సాయికృష్ణను కస్టడీకి ఇవ్వండి

కోర్టులో పోలీసులు పిటిషన్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

పెళ్లి చేసుకోవాలంటూ ఒత్తిడి చేసిన ప్రియురాలిని కిరాతకంగా హతమార్చిన కేసులో నిందితుడు అయ్యగారి వెంకట సూర్య సాయికృష్ణను కస్టడీకి కోరుతూ పోలీసులు సోమవారం కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. వారం రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని శంషాబాద్ రూరల్ పోలీసులు కోరారు. ఈ పిటిషన్‌పై ఉప్పరపల్లి కోర్టు విచారణ జరపనుంది. నిందితుడు సాయికృష్ణ ఆలయంలో పూజారి. ఆయనకు భార్య, కుమార్తె ఉన్నారు. అప్సరతో అతనికి ఏర్పడిన పరిచయం వివాహేతర సంబంధానికి దారితీసింది. ఆమె గర్భం దాల్చడంతో పెళ్లి చేసుకోవాలంటూ సాయికృష్ణపై ఒత్తిడి తెచ్చింది. విషయం బయటపడితే తన పరువు పోతుందనే భయంతో ఆమెను హతమార్చాడు. మృతదేహాన్ని మ్యాన్‌హోల్‌లో వేసి పూడ్చేశాడు. ఆపై ఏమీ తెలియనట్టు ఆమె కనిపించడం లేదంటూ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దర్యాప్తు చేపట్టిన పోలీసులు సాయికృష్ణే నిందితుడని గుర్తించి అరెస్ట్ చేశారు.

IN THE HONOURABLE COURT OF THE III ADDL. JUNIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM
O.S.No. 416 / 2022

Between:
Bank of Maharashtra, Muralinagar Branch, Visakhapatnam,
Rep. by its Senior Manager ... Plaintiff

And:
M/s. R.Venkata Ramaraju & Co.,
Rep. by its Managing Partners,
1) Mr. Alluri Seetha Rama Raju &
2) Mr. Tumapala Ravi and 2 others ... Defendants

To
The Defendants:
1. M/s. R.Venkata Ramaraju & Co.,
Rep. by its Managing Partner,
1) Mr.Alluri Seetha Rama Raju &
2) Mr. Tumapala Ravi, Flat No. 101, Satyasadan, Near Varma Complex, Muralinagar, Visakhapatnam-07
2) Mr. Alluri Seetha Rama Raju, S/o. Late AV Narasimharaju, Aged 58 years, Flat No. 203, Sandeep Eternal, F.B. Nagar, Old Alwal, Secunderbabd-500010
3) Mr. Tumapala Ravi, S/o. Tata Rao Aged 44 years, Flat No. 101, Satyasadan, Near Varma Complex, Muralinagar, Visakhapatnam-07.

SUMMONS

Please take summons that the above named plaintiff bank filed the above suit against you for recovery of money basing on loan documents and that the Honourable Court was pleased to order to issue summons to you and the same is stands posted to **27-06-2023** for your appearance. Hence, you should appear either in person on through a pleader on the above said date at **10-30 A.M.** before the above said Honourable Court to answer all the material questions, failing which the matter will be heard and determined in your absence as per law.

(By Order of the Court)
CH.VENKATA RAO
Advocate, # 54-11-20, Issukathota, Visakhapatnam-22
Cell : 9949505801
Visakhapatnam
Dt. 12-06-23

మహారాజశ్రీ పొన్నూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఓ.ఎస్.నెంబర్.135/2022

కుప్పిలి రామకృష్ణ ప్రసాద్ ...వాది
ఎదిరి
గౌరీపట్నం సంజీవి ...ప్రతివాది
టు
గౌరీపట్నం సంజీవి , భర్త : రాంబాబు, కేరాఫ్: ముక్కామల శ్రీనివాసరావు, S/o రామచంద్రరావు,డోర్ నెం.1-10-125/13 బి/1, అల్లం తోట బావి,మయూరి మార్క్, బేగంపేట, హైదరాబాదు, తెలంగాణ రాష్ట్రం (ప్రతివాది)

పై నెంబరు గల దావాలో ప్రతివాది అయిన మీకు స్పెసిఫిక్ పెర్ఫార్మెన్స్ ఆఫ్ అగ్రిమెంట్ ప్రకారం వాదికి రెగ్యులర్ రిజిస్టరు సేల్ డీడ్ చేయవలసినదిగా వాది దావా దాఖలు చేయగా, మీకు సమన్లు నిమిత్తం ఎన్నిసార్లు నోటీసులు చేసినను మీరు గ్రామములో ఉండి కూడా తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నందున సబ్‌స్టిట్యూట్ సర్వీసెస్ ద్వారా అనగా పేపర్ పబ్లికేషన్ ద్వారా సమన్లు జారీ చేయుటకు శ్రీ కోర్టు వారు ది.30-06-2023 కి వాయిదా వేసినారు. ఆరోజు పగలు 10:30 గంటలకు. పై కోర్టు వారి ఎదుట మీరు స్వయముగా గాని లేదా వకీల్ ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోవలయును.లేని యెడల శ్రీ కోర్టు వారు విచారించి మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియపరచ డమైనది.

వాయిదా తేదీ :30.06.2023
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)
పొన్నూరు
తేదీ.13.06.2023
ఇట్లు
నల్లమోతు సుబ్బారావు,
వాది తరపు అడ్వకేట్,బాపట్ల,
సెల్ :9866331763

NOTICE
IN THE COURT OF THE CHAIRMAN MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL-CUM-XXVII ADDL. CHIEF JUDGE CITY CIVIL COURT AT: SECUNDERABAD
M V O P NO: **367** of **2021**

Between:
Dabilpur Laxmi ...Petitioner
AND
Sri Sammakka Sarakka Rock Sand Industry, Rep by K. Jai Kumar Goud and Others ...Respondents

To,
1. Sri Sammakka Sarakka Rock Sand Industry,
Rep by K. Jai Kumar Goud,
Survey No. 28, 29 and 33, Ravalkole Village, Medchal-Malkjgiri Dt -501401

Please take notice that the above named Petitioner filed a MV OP for Compensation against you and the said case stands posted to 30-6-2023 for your appearance. Therefore you are hereby directed to appear before The HON'BLE XXVII ADDL CHIEF JUDGE, CITY CIVIL COURT, SECUNDERA BAD on dated: 30-6-2023 at 10.30 AM either in person or through an Advocate failing which the matter will be decided Exparty .

(By the Order of the Court)
M/S . CH T V L NARASIMHA REDDY
M SATHISH KUMAR
Advocates
32-77/16, S R Nagar,
S R -353,Malkajgiri,
Secunderabad -5000 56
COUNSEL FOR THE PETITIONER

రాబంధులు లేరు.. పైరవీకారులు లేరు

- ధరణి వల్ల ఎన్నో లాభాలు
- తీసివేస్తామన్న వారికి బుద్ధి చెప్పండి
- పక్క రాష్ట్రాల్లో కరెంట్ కటకట.. ఇక్కడ 24 గంటల విద్యుత్
- ఈ అభివృద్ధి ఇలాగే కొనసాగాలంటే మళ్లీ సహకరించాలి
- జోగులాంబ గద్వాల సభలో ముఖ్యమంత్రి కెసిఆర్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

"పుట్టినప్పటి నుంచి మరణించే వరకు అన్నివర్గాల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోంది.. మూడు సంవత్సరాలు కష్టపడి రైతులకు ఇబ్బందులు ఉండకూడదని ధరణి పథకాన్ని తీసుకొచ్చాం. దానివల్లే రాబంధులు.. పైరవీకారులు లేకుండా పోయారు.. ఇవాళ కొందరు ధరణిని తీసివేసి బంగాళాఖాతంలో వేస్తామంటున్నారు.." అని సిఎం కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా పర్యటనలో సోమవారం ముఖ్యమంత్రి బిఆర్ఎస్ జిల్లా కార్యాలయం, పోలీస్ ప్రధాన కార్యాలయం, సమీకృత కలెక్టరేట్‌ను ప్రారంభించారు. అనంతరం అయిజ రోడ్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. 'ధరణితో డబ్బులు నేను హైదరాబాద్‌లో వేస్తే.. నేరుగా మీ బ్యాంకు ఖాతాల్లో జమవుతున్నాయి. ఇవాళ పది నిమిషాల్లోనే రిజిస్ట్రేషన్ అవుతుంది. ఐదు నిమిషాల్లో పట్టా అయిపోతుంది. ఇంత మంచి సదుపాయాన్ని కాంగ్రెస్ పార్టీ బంగాళాఖాతంలో విసిరేస్తామంటుంది. ఇది ధరణిని వేయడమా? ప్రజలను బంగాళాఖాతంలో వేయడమా?' అంటూ సిఎం కెసిఆర్ ప్రశ్నించారు. ధరణి ఉంచాలా? తీసేయాలా? అని కెసిఆర్ సభలో పాల్గొన్న ప్రజలను ప్రశ్నించగా.. ఉండాలంటూ చేతులెత్తి నినదించారు. ఆదిలాబాద్, కరీంనగర్, నిర్మల్‌లో ఎక్కడైనా ప్రజలు ధరణి ఉండాలని చెబుతున్నారని, ధరణిని తీసేస్తామన్న వారికి ప్రజలే బుద్ధి చెప్పాలని కోరారు. ఈ అభివృద్ధి ఇలాగే కొనసాగించాలన్నారు.

లావుగా, పొడుగ్గా ఉన్న నేతలు సాగునీటి ప్రాజెక్టులను కడతామని చెప్పి.. వాటిని గీకి మధ్యలోనే వదిలేశారని, ప్రజలు తాగు, సాగునీటికి ఇబ్బందులు పడ్డారని చెప్పారు. తెలంగాణ వచ్చాకే ప్రాజెక్టులను పూర్తి చేసుకున్నామన్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో 15 లక్షల నుంచి 20 లక్షల ఎకరాలకు సాగునీటిని అందించుకోగలుతున్నామన్నారు. ఉద్యమ సమయంలో తాను జోగులాంబ గద్వాల జిల్లాలో పర్యటించానని.. ఇక్కడి పరిస్థితులను చూసి కన్నీళ్లు పెట్టుకున్నానని గుర్తు చేసుకున్నారు. రాష్ట్రం వచ్చాక గతంలో ఒకసారి గద్వాల పర్యటనకు వచ్చినప్పుడు పాలమూరు ప్రాంతాన్ని చూసి సంతోషపడ్డానని, ఎక్కడ చూసినా ధాన్యపు రాసులు కనిపించాయని చెప్పారు. ఇదే గద్వాలలో ఉన్న పెద్దపెద్ద నాయకులు అడ్డం పొడుగు మాట్లాడుతున్నారని విమర్శించారు. ఈ ప్రాంతాన్ని పట్టించుకోలేదని, మహబూబ్‌నగర్‌లో 14 రోజులకోసారి మంచినీళ్లు వచ్చేవని చెప్పారు. కానీ తెలంగాణ రాష్ట్రంలో మిషన్ భగీరథ ద్వారా నల్లాల పథకం తెచ్చుకున్నామని చెప్పారు. ఇలాంటి పథకం దేశంలో ఎక్కడా లేదన్నారు. తెలంగాణ సాధనలో మంత్రులు శ్రీనివాస్ గౌడ్, నిరంజన్ రెడ్డి కృషి అభినందనీయని కొనియాడారు.

తేడాను గమనించండి

'కరెంటు కాదు, తెలంగాణ చీకటిమయం అవుతుందని కొందరు గతంలో మాట్లాడారు. ఇక్కడకు ఆంధ్ర కేవలం 25 కిలోమీటర్ల దూరమే. ఇప్పుడు రాష్ట్రంలో 24 గంటల విద్యుత్ ఉంటే.. పక్కన ఉన్న కర్ణాటక, ఆంధ్ర రాష్ట్రాల్లో కరెంటుకు కటకట ఉంది' అని కెసిఆర్ అన్నారు. తేడాను గమనించాలని సూచించారు. గట్టు ఎత్తిపోతల పథకంతోపాటు జిల్లాలో మిగిలిపోయిన పనులు అన్నింటినీ పూర్తి చేసుకుని సాగునీటిని అందిస్తామన్నారు. ఆర్డీఎస్‌కు తుమ్మిళ ద్వారా మళ్లీ పునరుజ్జీవం కల్పించామని, గట్టు ఎత్తిపోతల పూర్తయితే గద్వాల వజ్రపుతునకమౌతుందని చెప్పారు. ఒకప్పుడు పంజాబ్ రాష్ట్రం ధాన్యం పండించడంలో దేశంలో ప్రథమ స్థానంలో ఉండేదని, ఇప్పుడు తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలోకి వచ్చిందని తెలిపారు. గద్వాల, నారాయణపేట జిల్లాలో మెడికల్ కళాశాలలు వస్తాయని ఎవరూ ఊహించలేదని, ఇది ఈ ప్రాంత ప్రజలకు వరం లాంటిదన్నారు.

ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర హోం శాఖ మంత్రి మహమూద్ అలీ, సీఎస్ శాంతికుమారి, రాష్ట్ర డీజీపీ అంజనీ కుమార్, రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఎంపీ మన్నె శ్రీనివాస్ రెడ్డి, గద్వాల జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ సరిత, ఎమ్మెల్యేలు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, అలంపూర్ డాక్టర్ అబ్రహం, డాక్టర్ సి.లక్ష్మారెడ్డి, ఆల వెంకటేశ్వర్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, చిట్టెం రాంమోహన్ రెడ్డి, ఎమ్మెల్సీలు కూచుకుళ్ల దామోదర్ రెడ్డి, కసిరెడ్డి నారాయణ రెడ్డి, కలెక్టర్ వల్లూరు క్రాంతి, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

నిధులు కేటాయింపు

'గద్వాలలో 255 గ్రామపంచాయతీలు ఉన్నాయి.. 12 మండలాలు ఉన్నాయి.. నాలుగు మున్సిపాలిటీలున్నాయి.. ప్రతి గ్రామపంచాయతీకీ రూ.10 లక్షల గ్రాంట్ ఇస్తున్నాం.. ప్రతి మండలానికి 15 లక్షల గ్రాంట్ ఇస్తున్నాం' అని సీఎం చెప్పారు. గద్వాల మున్సిపాలిటీకి రూ.50 కోట్లు మంజూరు చేస్తామని, మిగతా మూడు మున్సిపాలిటీలకు రూ.25 కోట్ల చొప్పున అభివృద్ధికి కేటాయిస్తామని ప్రకటించారు.

కోర్టుల్లోని కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయండి : హైకోర్టు

హైదరాబాద్ బ్యూరో : కోర్టుల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగుల్లో అర్హత ఉన్న వాళ్ల సర్వీసులను రెగ్యులరైజ్ చేయాలని హైకోర్టు సోమవారం తీర్పు చెప్పింది. పదేళ్లగా పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగుల సర్వీస్‌లను క్రమబద్ధీకరణకు చర్యలు తీసుకోవాలని హైకోర్టు రిజిస్ట్రార్‌ను ఆదేశించింది. అర్హతలున్న వాళ్లను ఖాళీగా ఉన్న గుమాస్తా, టైపిస్టు, సబార్డినేట్ పోస్టుల్లో నియమించాలంది.

మహారాజశ్రీ పొన్నూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో
ఐ.ఏ.నెం.219/2022
ఇన్
ఓ.యస్.నెం.135/2022

కుప్పిలి రామకృష్ణ ప్రసాద్ ....పిటిషనరు/వాది.
ఎదిరి
గౌరీపట్నం సంజీవి ....రెస్పాండెంట్/ప్రతివాది.
టు
గౌరీపట్నం సంజీవి, భర్త: రాంబాబు,కేరాఫ్ ఈస్టు ముక్కామల శ్రీనివాసరావు, S/o రామచంద్ర రావు, డోర్ నెం.1-10-125/13 బి/1,అల్లం తోట బావి,మయూరి మార్క్,బేగంపేట, హైదరాబాద్, రాష్ట్రం (రెస్పాండెంట్/ప్రతివాది)

పై నెంబరు గల పిటిషన్ లో రెస్పాండ్/ప్రతివాది అయినా మీకు స్పెసిఫిక్ పెర్ఫార్మెన్స్ ఆఫ్ అగ్రిమెంట్ ప్రకారం వాదికి రెగ్యులర్ రిజిస్టర్ సేల్ డీడ్ చేయవలసినదిగా దావా దాఖలు చేయగా సదరు పిటిషన్ షెడ్యూలు దాఖలా ఆస్తిని అమ్మకుండా ఉండు లాగున మీ పై ఇన్ జంక్ష న్ పిటిషన్ దాఖలు చేయగా, మీకు నోటీసు నిమిత్తం ఎన్ని సార్లు నోటీసు చేసినను మీరు.గ్రామంలో ఉండి కూడా తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నందున సబ్ స్టిట్యూట్ సర్వీసెస్ ద్వారా అనగా పేపర్ పబ్లికేషన్ ద్వారా నోటీసు జారీ చేయుటకు శ్రీ కోర్టు వారు ది.30-06-2023 కి వాయిదా వేసినారు. రోజు పగలు 10:30 గంటలకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయముగా గాని,లేదా వకీలు ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోవలయును. లేని యెడల శ్రీ కోర్టు వారు విచారించి మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియపరచడమైనది.

వాయిదా తేదీ :30.06.2023
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)
పొన్నూరు
తేదీ : 13.06.2023. ఇట్లు.
నల్లమోతు సుబ్బారావు,
పిటిషనరు/వాది
తరపు అద్వకేట్, బాపట్ల,
సెల్:9866331763

మహారాజశ్రీ అవనిగడ్డ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
ఐ.ఎ. నెం. 370/2022
ఇన్ ఓ.యస్.నెం. 261/2017

బిట్వీన్ :
దాసి ప్రకాశరావు ... పిటీషనర్ / వాది
మరియు
దాసి ఆగ్నేస్వమ్మ మరియు కొందరు....
... రెస్పాండెంట్స్ / ప్రతివాదులు

2వ రెస్పాండెంట్/ 2వ ప్రతివాది :
దాసి భాస్కరరావు, తండ్రి (లేటు) చింతయ్య, నివాసం: ఎల్.ఐ.జి. 207, కుషాయిగూడ (ఐ.డి.ఎ.), ఇ.సి.ఐ.ఎల్, హైదరాబాద్
3వ రెస్పాండెంట్/ 3వ ప్రతివాది :
దాసి జయలక్ష్మి భర్త (లేటు) ఏసుపాదం, కేరాఫ్, దాసి భాస్కరరావు, నివాసం: ఎల్.ఐ.జి. 207, కుషాయిగూడ (ఐ.డి.ఎ.), ఇ.సి.ఐ.ఎల్, హైదరాబాద్
4వ రెస్పాండెంట్/ 4వ ప్రతివాది :
దాసి జస్వంత్ తండ్రి (లేటు ఏసుపాదం, కేరాఫ్, దాసి భాస్కరరావు, నివాసం: ఎల్.ఐ.జి. 207, కుషాయిగూడ (ఐ.డి.ఎ.), ఇ.సి.ఐ.ఎల్, హైదరాబాద్
5వ రెస్పాండెంట్/ 5వ ప్రతివాది :
దాసి సంజీవ తండ్రి (లేటు ఏసుపాదం, కేరాఫ్, దాసి భాస్కరరావు, నివాసం: ఎల్.ఐ.జి. 207, కుషాయిగూడ (ఐ.డి.ఎ.), ఇ.సి.ఐ.ఎల్, హైదరాబాద్
6వ రెస్పాండెంట్/ 6వ ప్రతివాది :
దోవారి అమరనాథ్, తండ్రి ఏసుదాస్, నివాసం: మారీట్రోనిక్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఇండస్ట్రియల్ ఏరియా, కుషాయిగూడ, ఇ.సి.ఐ.ఎల్, హైదరాబాద్.

పై నెంబరు దావాలో ఐ.ఏ. నెం. 370/2022లో మీరు 2 టు 6 రెస్పాండెంట్స్ / 2 టు 6 ప్రతివాదులు అయివున్నారు. మీకు పై కోర్టు నుండి అనేక పర్యాయములు నోటీసులు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసులు అమలు చేయవలసినదిగా పై కోర్టువారు ఆర్డరు వేస్తూ ది. 28-6-2023వ తేదీన వాయిదా వేసియున్నారు. కావున ఆ రోజు ఉదయం 10-30 గం.లకు పై కోర్టువరిఎదుట మీరు స్వయంగా గానీ, లేదా మీ న్యాయవాది ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియజేయవలెను. లేనిచో మీ పరోక్షమున పిటీషనును తీర్మానించబడునని యిందుమూలముగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదాతేది: 28-6-2023 ఇట్లు
ఇమ్మిడిశెట్టి లక్ష్మీనారాయణ,
అడ్వకేటు.
అవనిగడ్డ - 521121.
సెల్ : 9908160589

గంజాయి సరఫరా చేస్తున్న ముఠా అరెస్ట్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఒడిశా నుంచి మహారాష్ట్రకు పెద్ద ఎత్తున గంజాయి తరలిస్తున్న ముఠాను సైబరాబాద్ పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. వీరి నుంచి రూ.2కోట్ల 80 లక్షల విలువ చేసే 910 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. కేసుకు సంబంధించిన వివరాలను సైబరాబాద్ కమిషరేట్‌లో సిపి స్టీఫెన్ రవీందర్ మీడియాకు వెల్లడించారు. వేరే రాష్ట్రాల నుంచి తెలంగాణ మీదుగా కొద్ది నెలలుగా గంజాయి సరఫరా జరుగుతోంది. ఈ సమాచారం పోలీసులకు అందింది. బాలానగర్, రాజేంద్రనగర్, శంషాబాద్, మాదాపూర్ పోలీసులు పక్కా సమాచారంతో సోదాలు జరిపారు. ఒడిశా నుంచి మహారాష్ట్ర, తెలంగాణ మీదుగా గంజాయి సరఫరా చేస్తున్నట్టు గుర్తించారు. ప్రధాన నిందితులైన జీవన్‌సింగ్, అంకిత్‌సింగ్‌ను అరెస్టు చేశారు. వీరి నుంచి ఐదు మొబైల్స్, డిసిఎం వ్యాన్ స్వాధీనం చేసుకున్నారు. కొంతమంది కూలీలను అడ్డం పెట్టుకొని ఈ వ్యాపారం సాగిస్తున్నారు. ప్రధానంగా ఒడిశా, మహారాష్ట్రకు చెందిన వ్యక్తులు అమాయక ప్రజలను ఎంచుకొని వారికి డబ్బు ఆశ చూపి ఇలాంటి వ్యాపారాలు చేస్తున్నారు. పోలీసుల దృష్టి మళ్లించేందుకు లారీ కింది భాగాన గంజి పెట్టి పైన తౌడు, బ్యాంగిల్స్ డబ్బాలు పెట్టి తరలిస్తున్నారు. ఈ క్రమంలోనే పోలీసులు గంజాయి ముఠాను అరెస్టు చేసి, గంజాయి స్వాధీనం చేసుకున్నారు. అలాగే, చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శివాజీ అనే వ్యక్తి గంజాయి అమ్ముతుండగా చందానగర్, మాదాపూర్ ఎస్ఓటీ పోలీసులు పట్టుకున్నారు. నిందితుడు శివాజీని అరెస్టు చేశారు.

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న సిపి స్టీఫెన్ రవీందర్

ముగిసిన జడ్‌పి చైర్మన్ కుసుమ జగదీష్ అంత్యక్రియలు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

బిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు, జెడ్‌పి చైర్మన్ కుసుమ జగదీశ్వర్ (47) మృతదేహానికి సోమవారం ఆయన స్వగ్రామం ములుగు జిల్లా మల్లంపల్లిలో అంత్యక్రియలు ముగిశాయి. జగదీష్ భౌతికకాయాన్ని పురపాలకశాఖ మంత్రి కెటిఆర్ సందర్శించి గులాబీ జెండాకప్పి నివాళర్పించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఉద్యమకాలంలో తనవెంట నడిచిన సహచరులు ఇక మీదట లేరని ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, సత్యవతి రాథోడ్, జగదీశ్‌రెడ్డి, పువ్వాడ అజయ్, ఎంపిలు జోగినపల్లి సంతోష్ కుమార్, రంజిత్ రెడ్డి, మాలోత్ కవిత, ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సీతక్క, పెద్ది సుదర్శన్ రెడ్డి, అరూరి రమేశ్, గండ్ర వెంకటరమణారెడ్డి, శంకర్ నాయక్, రేగ కాంతారావు, గాదరి కిశోర్ కుమార్, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎల్ రమణ, కడియం శ్రీహరి, బీఆర్ఎస్ నేత కర్నె ప్రభాకర్, పలువురు జడ్‌పి చైర్మెన్లు, కార్పొరేషన్ చైర్మెన్లు, ప్రజాప్రతినిధులు తరలివచ్చి నివాళులర్పించారు. కుసుమ మృతదేహం వద్ద కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, బిజెపి జిల్లా అధ్యక్షులు చింతలపూడి భాస్కర్ రెడ్డి, ములుగు సబ్ రిజిస్ట్రార్ తస్లీమా నివాళర్పించారు. మంత్రులు సత్యవతి రాథోడ్, పల్లా రాజేశ్వర్ రెడ్డి, కర్నె ప్రభాకర్, ఏరువా సతీష్ రెడ్డి తదితరులు జగదీశ్వర్ అంతిమయాత్రలో పాడె మోశారు.

ఎఫ్ఒపిఇ సీనియర్ విపిగా చక్రవర్తి

ప్రజాశక్తి - హైదరాబాద్

నగరానికి చెందిన ఫార్మా, ప్యాకేజింగ్ ఎంటర్‌ప్రెన్యూర్ అయినా చక్రవర్తి దేశంలోని ఫార్మాస్యూటికల్ డ్రగ్ తయారీదారుల రెండవ అతిపెద్ద అసోసియేషన్ అయిన ఎఫ్ఒపిఇకి సీనియర్ వైస్ ప్రెసిడెంట్‌గా నియమితులయ్యారు. న్యూఢిల్లీలో జరిగిన ఫెడరేషన్ ఆఫ్ ఫార్మా ఎంటర్‌ప్రెన్యూర్ (ఎఫ్ఒపిఇ) సమావేశంలో ఆయన ఈ పోస్టుకు ఎంపిక అయ్యారు. ఫార్మా పరిశ్రమలో తాజా పరిణామాలు, కస్టమర్ డిమాండ్‌లను తీర్చడం వంటి వాటిపై ఎఫ్ఒపిఇ కీలకపాత్ర పోషిస్తోంది. తన నియామకం పట్ల ఇండస్ట్రీ దిగ్గజాలైన మ్యాన్‌కైండ్ ఫార్మా చైర్మన్ రమేష్ జునేజా, ఎఫ్ఒపిఇ చైర్మన్ బిఆర్ సిక్రి, అకుమ్స్ గ్రూప్ చైర్మన్ డిసి సహా ఇతర వ్యవస్థాపక సభ్యులు, సలహాదారులకు ఆయన కృతజ్ఞతనలు తెలిపారు.

కాల్‌డేటా ఆధారంగా శిరీష హత్యకేసు దర్యాప్తు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

వికారాబాద్ జిల్లా కాళ్లాపూర్‌లో జరిగిన యువతి శిరీష అనుమానాస్పద మృతి కేసులో పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది. యువతి కాల్ డేటా ఆధారంగా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ క్రమంలో కాళ్లాపూర్ గ్రామానికి చెందిన ఇద్దరు యువకులను పోలీసులు సోమవారం అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. శిరీష అంత్యక్రియలు పూర్తయిన తర్వాత యువతి తండ్రి జంగయ్యను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. శిరీష కాల్ డేటాను విశ్లేషించిన పోలీసులు కీలక విషయాలు గుర్తించారు. శిరీష మృతి చెందిన మరుసటిరోజు యువతి ఫోన్ నుంచి ఓ వ్యక్తికి కాల్ వెళ్లినట్లు పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. శనివారం రాత్రి గొడవ జరిగినపుడు శిరీష వద్ద నుంచి ఫోన్ లాగేసుకున్నట్లు యువతి బావ అనిల్ పోలీసులకు తెలిపారు. ఫోన్ సిడిఆర్ ద్వారా యువతి కాల్ హిస్టరీ సేకరించేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు.

పారదర్శకంగా ఇవిఎం యంత్రాల ఎఫ్ఎల్‌సి నిర్వహణ

- పెద్దపల్లి కలెక్టర్ సంగీత సత్యనారాయణ

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

పెద్దపల్లి జిల్లాలో పారదర్శకంగా ఇవిఎం ఎఫ్ఎల్‌సి (ఫస్ట్ లెవల్ చెకింగ్)ను ఇసిఐఎల్ ఇంజినీర్ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్టు కలెక్టర్ డాక్టర్ ఎస్ సంగీత సత్యనారాయణ తెలిపారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు సోమవారం జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఉంచిన ఇవిఎం మిషన్ల ఫస్ట్ లెవెల్ చెకింగ్ కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు. భారత ఎన్నికల సంఘం, రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఇవిఎం యంత్రాల ఫస్ట్ లెవెల్ చెకింగ్ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ ప్రక్రియ 15 మంది ఇసిఐఎల్ ఇంజినీర్ల ఆధ్వర్యంలో జరుగుతోందని, జిల్లాకు వచ్చిన ప్రతి ఇవిఎం యంత్రంలోని బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్, వివి ప్యాట్ల పని తీరు పరిశీలిస్తారని చెప్పారు. ఇవిఎం ఎఫ్ఎల్‌సిపై మూడు రోజుల కిందట అన్ని రాజకీయ పక్షాలకు సమాచారం అందించామని, సీజ్ చేసిన ఇవిఎం గోదాంను వివిధ రాజకీయ పార్టీల సమక్షంలో తెరిచామని తెలిపారు.

ఎడ్‌సెట్‌లో అమ్మాయిలదే హవా

- 98.18 శాతం మంది ఉత్తీర్ణత
- ఫలితాలు విడుదల చేసిన లింబాద్రి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రాష్ట్రంలో బిఎడ్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన ఎడ్‌సెట్ ఫలితాలను సోమవారం హైదరాబాద్‌లో ఉన్నత విద్యామండలి చైర్మెన్ ఆర్ లింబాద్రి విడుదల చేశారు. ఎడ్‌సెట్‌కు 31,725 మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారు. వారిలో 27,495 మంది రాతపరీక్షకు హాజరయ్యారు. 26,994 (98.18 శాతం) మంది అభ్యర్థులు ఉతీర్ణత సాధించారు. ఈ ఫలితాల్లో అమ్మాయిలు హవా కొనసాగించారు. ఎక్కువ మంది దరఖాస్తు చేయడంలోనూ, అర్హత సాధించడంలోనూ వారే ముందంజలో ఉన్నారు. ఎడ్‌సెట్‌లో 25,716 మంది అమ్మాయిలు దరఖాస్తు చేయగా, 22,400 మంది పరీక్ష రాశారు. వారిలో 21,935 (97.92 శాతం) మంది ఉత్తీర్ణత పొందారు. 6,009 మంది అబ్బాయిలు దరఖాస్తు చేస్తే, 5,095 మంది పరీక్షకు హాజరయ్యారు. వారిలో 5,059 (99.29 శాతం) మంది ఉత్తీర్ణులయ్యారు. బీఎడ్ కోర్సుల్లో 80 శాతానికిపైగా అమ్మాయిలే విద్యనభ్యసిస్తుండడం గమనార్హం. ఉపాధ్యాయ ఖాళీల భర్తీ కోసం నోటిఫికేషన్లు సకాలంలో రాకపోవడంతో అబ్బాయిలు ఎక్కువ మంది ఎడ్‌సెట్ రాసేందుకు విముఖత చూపిస్తున్నారని అధికారులు భావిస్తున్నారు. ర్యాంకు కార్డుల కోసం https://edcet.tsche.ac.in వెబ్‌సైట్‌ను చూడాలని అధికారులు సూచించారు.

గొల్ల వినీష టాపర్

ఎడ్‌సెట్ ఫలితాల్లో వికారాబాద్ జిల్లా తాండూర్‌కు చెందిన గొల్ల వినీష టాపర్‌గా నిలిచారు. హైదరాబాద్ జిల్లా బేగంపేటకు చెందిన నిషాకుమారి రెండో ర్యాంకు, ఎం సుశీ మూడో ర్యాంకును పొందారు. జగిత్యాల జిల్లా మెట్‌పల్లికి చెందిన వాసాల చంద్రశేఖర్ నాలుగో ర్యాంకును సాధించారు. పెద్దపల్లి జిల్లా శ్రీరాంపూర్‌కు చెందిన ఆకోజు తరుణ్ చంద్ ఐదో స్థానం పొందారు.

బిఎడ్‌లో మిగులుతున్న సీట్లు

ఏటా బిఎడ్ కోర్సుల్లో సీట్లు మిగులుతున్నాయి. గత విద్యాసంవత్సరంలో 211 బిఎడ్ కాలేజీల్లో కన్వీనర్, యాజమాన్య కోటా కలిపి మొత్తం 18,350 సీట్లున్నాయని ఉన్నత విద్యామండలి చైర్మెన్ లింబాద్రి వివరించారు. వాటిలో 13,756 సీట్లు భర్తీ అయ్యాయని చెప్పారు. 4,594 సీట్లు మిగిలిపోయాయని అన్నారు. కాలేజీలకు అనుబంధ గుర్తింపు వచ్చిన తర్వాత ఎడ్‌సెట్ ప్రవేశాల కౌన్సెలింగ్ షెడ్యూల్‌ను విడుదల చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంజియు విసి సిహెచ్ గోపాల్‌రెడ్డి, ఎడ్‌సెట్ కన్వీనర్ ఎ రామకృష్ణ, కోకన్వీనర్ పి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఎడ్‌సెట్ టాపర్ల వివరాలు

ర్యాంకు	పేరు	జిల్లా
1	గొల్ల వినీష	వికారాబాద్
2	నిషా కుమారి	హైదరాబాద్
3	ఎం సుశీ	హైదరాబాద్
4	వి చంద్రశేఖర్	జగిత్యాల
5	తరుణ్ చంద్	పెద్దపల్లి
6	టి ప్రశాంత్	ఆదిలాబాద్
7	షరీఫ్ సీ	రంగారెడ్డి
8	వినయ్‌కుమార్	కోనసీమ (ఏపి)
9	అరుణ్‌కుమార్	ములుగు
10	ఎ లక్ష్మిగాయత్రి	హైదరాబాద్

జిల్లాకో మెడికల్ కాలేజీ లక్ష్యం

- తొమ్మిదేళ్లలో 21 మెడికల్ కాలేజీలు ఏర్పాటు
- టీచింగ్ ఆస్పత్రులపై సమీక్షలో హరీశ్ రావు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

జిల్లాకో ప్రభుత్వ మెడికల్ కాలేజీ లక్ష్యం దిశగా రాష్ట్ర ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తున్నదని వైద్యారోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. తెలంగాణలో 60 సంవత్సరాల్లో మూడు మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేస్తే.. తెలంగాణ ఏర్పాటు తర్వాత తొమ్మిదేళ్లలో 21 మెడికల్ కాలేజీలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. తక్కువ సమయంలో 21 మెడికల్ కాలేజీలు ప్రారంభించి.. తెలంగాణ దేశంలోనే రికార్డు సృష్టించిందన్నారు. టీచింగ్ ఆస్పత్రులపై సోమవారం మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందులో హెల్త్ సెక్రెటరీ రిజ్వీ, డిఎంఇ రమేశ్ రెడ్డి, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ శ్వేత మహంతి, ఆసుపత్రుల సూపరింటెండెంట్లు, మెడికల్ కాలేజీల ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మౌలిక వసతులు ఏర్పాటు చేస్తూ, వైద్య సిబ్బందిని నియమిస్తూ ఆరోగ్య రంగాన్ని పటిష్టం చేసినట్లు పేర్కొన్నారు. ఇటీవల ఏక కాలంలో 1,061 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్స్ నియమించడంతో టీచింగ్ ఆసుపత్రులు మరింత బలోపేతమైనట్లు చెప్పారు. ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందేందుకు ప్రభుత్వం తరపున అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. తమవంతు బాధ్యతగా సిబ్బంది పని చేయాలని సూచించారు. అందరు కలిసి పని చేస్తుండడంతో మంచి ఫలితాలు వస్తున్నాయన్న మంత్రి.. కేంద్రం విడుదల చేసిన గణాంకాల ప్రకారం రాష్ట్రంలో మాతృ మరణాలు రేటు భారీగా తగ్గిందన్నారు.

రాష్ట్ర ఏర్పాటు సమయంలో ఈ మరణాల రేటు 92 ఉండగా.. ప్రస్తుతం 43 తగ్గించుకోగలిగామన్నారు. వైద్యారోగ్య రంగంలో రాష్ట్ర దేశంలో మూడో స్థానంలో ఉందని, ఇదంతా సిబ్బంది చేస్తున్న కృషికి నిదర్శనమేనన్నారు. ఇంతటితో సంతృప్తి చెండకూడదని, ఆరోగ్యరంగంలో తెలంగాణ నెంబర్ వన్‌గా నిలవాలన్నారు. మెడికల్ కాలేజీల్లో ఎంబీబీఎస్ విద్యార్థులకు రోల్ మోడల్‌గా టీచింగ్ ఫ్యాకల్టీ ఉండాలని, క్రమశిక్షణగా ఉండేలా చూడాలన్నారు. ర్యాగింగ్ లేకుండా చూడాలని ఆదేశించారు. కాలేజీలో ర్యాగింగ్‌కు వ్యతిరేకంగా ప్రచారం చేయాలన్నారు. ఈ విషయంలో సహించేది లేదని హెచ్చరించారు. క్లినికల్ హాస్పిటల్ మేనేజ్‌మెంట్ డ్యూటీల విషయంలో సూపరింటెండెంట్లదే పూర్తి బాధ్యత అని స్పష్టం చేశారు.

రౌండ్ ద క్లాక్ సేవలు అందించాలని, అవసరం అయితే తప్ప రెఫర్ చేయకూడదని స్పష్టం చేశారు. స్పెషాలిటీ సేవలు జిల్లా పరిధిలోనే అందించాలనే మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఎన్ఎంసీ నిబంధనలు ప్రకారం నడుచుకునేలా చూడాల్సిన బాధ్యత సూపరింటెండెంట్లపైనే ఉందన్నారు. తరగతులు, అనుమతుల విషయంలో భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చేసుకోవాలని ఆదేశించారు. స్టయిఫండ్ వేతనాలను ఎప్పటికప్పుడు క్లియర్ చేస్తున్నామని, ఇటీవల 15శాతం పెంచినట్లు హరీశ్ రావు తెలిపారు.

మహారాజశ్రీ అవనిగడ్డ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
ఐ.ఎ. నెం. 131/2023
ఇన్ ఓ.యస్.నెం. 261/2017

బిట్వీన్ :
దాసి ప్రకాశరావు ... పిటీషనర్ / వాది
మరియు
దాసి ఆగ్నేస్వమ్మ (డైడ్) మరియు కొందరు....
... రెస్పాండెంట్స్ / ప్రతివాదులు

2వ రెస్పాండెంట్/ 2వ ప్రతివాది :
దాసి భాస్కరరావు, తండ్రి (లేటు) చింతయ్య, నివాసం: ఎల్.ఐ.జి. 207, కుషాయిగూడ (ఐ.డి.ఎ.), ఇ.సి.ఐ.ఎల్, హైదరాబాద్
3వ రెస్పాండెంట్/ 3వ ప్రతివాది :
దాసి జయలక్ష్మి భర్త (లేటు) ఏసుపాదం, కేరాఫ్, దాసి భాస్కరరావు, నివాసం: ఎల్.ఐ.జి. 207, కుషాయిగూడ (ఐ.డి.ఎ.), ఇ.సి.ఐ.ఎల్, హైదరాబాద్
4వ రెస్పాండెంట్/ 4వ ప్రతివాది :
దాసి జస్వంత్ తండ్రి (లేటు ఏసుపాదం, కేరాఫ్, దాసి భాస్కరరావు, నివాసం: ఎల్.ఐ.జి. 207, కుషాయిగూడ (ఐ.డి.ఎ.), ఇ.సి.ఐ.ఎల్, హైదరాబాద్
5వ రెస్పాండెంట్/ 5వ ప్రతివాది :
దాసి సంజీవ తండ్రి (లేటు ఏసుపాదం, కేరాఫ్, దాసి భాస్కరరావు, నివాసం: ఎల్.ఐ.జి. 207, కుషాయిగూడ (ఐ.డి.ఎ.), ఇ.సి.ఐ.ఎల్, హైదరాబాద్
7వ రెస్పాండెంట్/ 7వ ప్రతివాది :
దోవారి వనజ, తండ్రి ఏసుదాస్, నివాసం: మారీట్రోనిక్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఇండస్ట్రియల్ ఏరియా, కుషాయిగూడ, ఇ.సి.ఐ.ఎల్, హైదరాబాద్.

పై నెంబరు దావాలో ఐ.ఏ. నెం. 131/2023లో మీరు 2,3,4,5 మరియు 7 రెస్పాండెంట్స్ / 2,3,4,5 మరియు 7 ప్రతివాదులు అయివున్నారు. మీకు పై కోర్టు నుండి అనేక పర్యాయములు నోటీసులు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసులు అమలు చేయవలసినదిగా పై కోర్టువారు ఆర్డరు వేస్తూ ది. 28-6-2023వ తేదీన వాయిదా వేసియున్నారు. కావున ఆ రోజు ఉదయం 10-30 గం.లకు పై కోర్టువరిఎదుట మీరు స్వయంగా గానీ, లేదా మీ న్యాయవాది ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియజేయవలెను. లేనిచో మీ పరోక్షమున పిటీషనును తీర్మానించబడునని యిందుమూలముగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదాతేది: 28-6-2023 ఇట్లు
ఇమ్మిడిశెట్టి లక్ష్మీనారాయణ,
అడ్వకేటు.
అవనిగడ్డ - 521121.
సెల్ : 9908160589

మోగిన బడిగంట

- పాఠశాలలకు విద్యార్థుల పరుగులు
- అందని యూనిఫారాలు
- పారిశుధ్య కార్మికుల్లేక అవస్థ
- తొలిరోజు అంతంత మాత్రమే హాజరు
- ఎండల తీవ్రత ఓ కారణం
- కొత్త విద్యాసంవత్సరం ప్రారంభం

ప్రజాశక్తి – హైదరాబాద్ బ్యూరో

రాష్ట్రంలో బడిగంట మోగింది. అన్ని జిల్లాల్లో బడులు పున:ప్రారంభమయ్యాయి. 2023–24 విద్యాసంవత్సరమూ ప్రారంభమైంది. ఆదివారంతో వేసవి సెలవులు ముగిశాయి. దీంతో సోమవారం ఉదయం పాఠశాలలకు విద్యార్థులు పరుగులు తీశారు. అయితే మొదటి రోజు కావడంతో విద్యార్థుల హాజరు అంతంత మాత్రంగానే ఉంది. బడులకు తక్కువ మంది వచ్చినట్టు సమాచారం. ఎండల తీవ్రత ఎక్కువగా ఉండడం ఒక కారణంగా ఉంది. రోజురోజుకూ హాజరుశాతం పెరుగుతుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో 26,065 ప్రభుత్వ పాఠశాలలున్నాయి. ఈ విద్యాసంవత్సరం నుంచి ప్రభుత్వ బడుల్లో తొమ్మిదో తరగతి వరకు తెలుగు మీడియంతో పాటు ఇంగ్లీష్ మీడియంలో బోధన సమాంతరంగా ప్రారంభకానుంది. ఈ నెల మూడో తేదీ నుంచి జయశంకర్ బడిబాట ప్రారంభమైన విషయం తెలిసిందే. 49 రోజుల తర్వాత ప్రభుత్వ పాఠశాలలు తెరుచుకున్నాయి. దీంతో పాఠశాలల ఆవరణ, తరగతి గదులు ఆహ్లాదకరంగా కనిపించాయి. బడుల్లో పారిశుధ్య బాధ్యతను గ్రామపంచాయతీలు, మున్సిపాల్టీలకు ప్రభుత్వం అప్పగించింది. అక్కడి కార్మికులు పాఠశాలల ఆవరణ, పరిసరాల పరిశుభ్రం చేయడానికే పరిమితమయ్యారు. దీంతో తరగతి గదులు దుమ్ము ధూళితో ఉన్నాయి. పాఠశాలల్లో పారిశుధ్య కార్మికుల కొరత తీవ్రంగా ఉన్నది. స్వచ్ఛ కార్మికులను నియమించాలని ఉపాధ్యాయ సంఘాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాయి. రూ.వంద కోట్లు కేటాయిస్తే ఏడాది మొత్తం ప్రతి బడికీ స్వచ్ఛ కార్మికులను నియమించొచ్చని సూచిస్తున్నాయి. అయినా ప్రభుత్వం పెడచెవిన పెడుతున్నది. రాష్ట్రంలో కొన్ని చోట్ల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులే సొంతంగా డబ్బులు ఇచ్చి పారిశుధ్య కార్మికులను నియమించుకున్న సంఘటనలున్నాయి.

ప్రస్తుత విద్యాసంవత్సరానికి సంబంధించి రాష్ట్రంలో ఎక్కువ చోట్ల విద్యార్థులకు యూనిఫారాలు అందలేదు. దీంతో సాధారణ బట్టలు, పాత యూనిఫారాలతోనే విద్యార్థులు బడులకు హాజరయ్యారు. పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు పాఠశాలలకు వచ్చినా అన్ని చోట్ల విద్యార్థులకు పంపిణీ చేయలేదు. ఇంకోవైపు ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత వేధిస్తున్నది. దాదాపు 22 వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నట్టు సమాచారం.

విద్యాసంవత్సరం ప్రారంభమైనా ఉపాధ్యాయుల నియామకానికి నోటిఫికేషన్ జారీ ప్రక్రియ ఊసేలేదు. ఇంకోవైపు విద్యావాలంటీర్ల నియామకంపైనా స్పష్టత లేదు. రాష్ట్ర ప్రభుత్వం మన ఊరు–మనబడి, మనబస్తీ–మనబడి కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రారంభించింది. రూ.7,289 కోట్లతో 26,065 సర్కారు బడుల్లో 12 రకాల మౌలిక వసతులను కల్పిస్తున్నట్టు ప్రకటించింది. మొదటి విడతలో రూ.3,497 కోట్లతో 9,123 బడుల్లో ఈ కార్యక్రమాన్ని చేపట్టాలని నిర్ణయించింది. తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈనెల 20న విద్యాదినోత్సవం సందర్భంగా 1,600 స్కూళ్లలో నిర్మించిన 4,800 డిజిటల్ తరగతి గదులు, 10 వేల గ్రంథాలయాలు ప్రారంభించనుంది. అయితే మన ఊరు–మనబడి కింద మౌలిక వసతులు కల్పించిన ఏ విధంగా నిర్వహణ చేయాలంటూ ఉపాధ్యాయ సంఘాలు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాయి.

1.46 లక్షల మంది చేరిక

బడిబాట కార్యక్రమంలో సోమవారం 8,381 మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరారని పాఠశాల విద్యాశాఖ సంచాలకులు శ్రీదేవసేన ఒక ప్రకటనలో ప్రకటించారు. ఇందులో అంగన్‌వాడీ కేంద్రాల నుంచి 2,607 మంది, ప్రయివేటు స్కూళ్ల నుంచి 391 మంది, నేరుగా చేరిన వారు 1,397 మంది కలిపి మొత్తం 4,386 మంది ప్రవేశం పొందారని తెలిపారు. ఇప్పటి వరకు సర్కారు బడుల్లో 1,46,824 మంది విద్యార్థులు ప్రవేశం పొందారని తెలిపారు.

విద్యార్థులను పంపేందుకు ఆసక్తి చూపని తల్లిదండ్రులు

ఖమ్మం ఉమ్మడి జిల్లాలో ప్రభుత్వ, ప్రయివేట్ విద్యాలయాలు సోమవారం ప్రారంభమయ్యాయి. విద్యార్థులు మాత్రం నామమాత్రంగా హాజరయ్యారు. ఖమ్మం జిల్లాలో 42 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతుండడంతో పాఠశాలలకు విద్యార్థులను పంపించడానికి తల్లిదండ్రులు ఆసక్తి చూపడం లేదు. ఖమ్మం జిల్లా ముదిగొండ మండలంలో పలు ప్రభుత్వ పాఠశాలలకు పదుల సంఖ్యలో విద్యార్థులు హాజరయ్యారు. ముదిగొండ మండలం ఖానాపురం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు గ్రామ సర్పంచ్ చేతుల మీదుగా ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. కల్లూరులో పలు పాఠశాలల విద్యార్థులకు డిఇఒ సోమశేఖర శర్మ పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశారు. మధిర మండలం మహాదేవపురం గ్రామంలో ఎస్ఎంసి చైర్మెన్ కలక కృష్ణయ్య చేతుల మీదుగా పుస్తకాలు పంపిణీ చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలంలో మొత్తం 92 పాఠశాలలకు గాను 3276 మంది విద్యార్థులకు మొదటి రోజు అయిన సోమవారం 594 మంది మాత్రమే హాజరయ్యారు. హాజరు శాతం 18.13 గా నమోదు అయింది. అశ్వారావుపేట సిపిఎస్ పాఠశాలలో 60 మంది విద్యార్థులకు గాను ఇద్దరు మాత్రమే వచ్చారు.

రంగారెడ్డిలో 20 శాతం హాజరు

ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో పాఠశాలకు వెళ్లేందుకు విద్యార్థులు అంతగా ఆసక్తి చూపలేదు. రంగారెడ్డి జిల్లాలో లక్ష 40 వేల మంది విద్యార్థులకుగాను మొదటి రోజు 28 వేల మంది మాత్రమే పాఠశాలకు హాజరయ్యారు. కేవలం 20 శాతం మంది పాఠశాలలకు హాజరయ్యారు. ఎండలు ఎక్కువగా ఉండడమే ఇందుకు కారణంగా జిల్లా అధికారులు భావిస్తున్నారు. అలాగే వేసవి సెలవుల్లో ఊర్లకి వెళ్లిన వారు తిరిగి రాకపోవడం కూడా కారణంగా అధికారులు తెలిపారు. వికారాబాద్ జిల్లాలోని దోమ, కుల్కచర్ల మండలాలతోపాటు మరికొన్ని పాఠశాలల్లో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశారు.

రెయిన్‌బో హాస్పిటల్‌కు ప్రతిష్టాత్మక జెసిఐ గుర్తింపు

ప్రజాశక్తి – హైదరాబాద్

అంతర్జాతీయ సంస్థ జాయింట్ కమిషన్ ఇంటర్నేషనల్ (జెసిఐ) నుండి అత్యంత ప్రతిష్టాత్మకమైన 'గోల్డ్ సీల్ ఆఫ్ క్వాలిటీ అప్రూవల్' గుర్తింపును పొందినట్లు ప్రముఖ పీడియాట్రిక్, ఉమెన్ హెల్త్‌కేర్ ప్రొవైడర్ అయిన రెయిన్‌బో చిల్డ్రన్స్ హాస్పిటల్ వెల్లడించింది. హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లో ఉన్న రెయిన్‌బో చిల్డ్రన్స్ మెడికేర్ లిమిటెడ్ ఫెసిలిటీ నాణ్యతను ఈ అక్రిడిటేషన్ గుర్తించిందని తెలిపింది. ప్రపంచ స్థాయిలో అసాధారణమైన ఆరోగ్య సంరక్షణ సేవలను అందించడంలో హాస్పిటల్ అంకితభావం ఈ గుర్తింపు ద్వారా మరొక సారి నిరూపితమయ్యిందని పేర్కొంది. "రెయిన్‌బో చిల్డ్రన్స్ హాస్పిటల్, బర్త్‌రైట్ బై రెయిన్‌బో హాస్పిటల్స్, మేనేజ్‌మెంట్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన చికిత్స ప్రోటోకాల్ యొక్క ఖచ్చితమైన ప్రమాణాలతో మెరుగైన, అధునాతన రోగుల సంరక్షణను అందిస్తోందని ఈ అక్రిడెటిటేషన్ నిదర్శనంగా నిలుస్తోంది. మా లక్ష్యం అసాధారణమైన రీతిలో పీడియాట్రిక్ కేర్ అందించటం. మేము సమిష్టిగా, మా విస్తృతమైన పరిజ్ఞానం, ఉత్తమ అభ్యాసాలకు కట్టుబడి ఉండటం, భద్రతకు ప్రాధాన్యత ఇవ్వడం, అర్హత కలిగిన వైద్య నిపుణులు, పారామెడిక్ సిబ్బంది, చికిత్స ప్రోటోకాల్‌ల ద్వారా దీనిని సాధించాము. ఈ అక్రిడిటేషన్ మా ఆసుపత్రికి ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. నిరంతర అభివృద్ధి దిశగా సాగుతున్న మా ప్రయాణాన్ని ప్రోత్సహిస్తుంది." అని రెయిన్‌బో చిల్డ్రన్స్ హాస్పిటల్ ఇంటెన్సివ్ కేర్ సర్వీసెస్ డైరెక్టర్, డాక్టర్ దినేష్ కుమార్ చిర్ల అన్నారు.

విద్యార్థులు తిరగబడతారనే వర్సిటీల నిర్వీర్యం

- బండి సంజయ్ మార్పుండదు : ఇంద్రసేనారెడ్డి

ప్రజాశక్తి –హైదరాబాద్ బ్యూరో

తెలంగాణ ఉద్యమ సమయంలో రాష్ట్రం కోసం వర్సిటీ కేంద్రాలుగా విద్యార్థులంతా ఏకమై కొట్లాడినట్టే... ఇప్పుడు తన ప్రభుత్వ లోపాలపై ఎక్కడ తిరగబడతారోనన్న భయంతోనే రాష్ట్రంలోని యూనివర్సిటీలను కెసిఆర్ నిర్వీర్యం చేస్తున్నారని బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు నల్లు ఇంద్రసేనారెడ్డి ఆరోపించారు. రాష్ట్రంలో తమ పార్టీ అధ్యక్షుడి మార్పు ఉండబోదని, బండి నేతృత్వంలోనే ఎన్నికలకు వెళ్తామని స్పష్టం చేశారు. సోమవారం హైదరాబాద్‌లోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. నిరుద్యోగ భృతి హామీని నెరవేర్చనందుకుగానూ బిఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టోలో పొందుపర్చిన ఆ హామీ కాపీని తగులబెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేజీ టూ పీజీ విద్య ఏమైందని ప్రశ్నించారు. యూనివర్సిటీల్లో 66 శాతం బోధనా సిబ్బంది పోస్టులు ఖాళీలున్నాయని చెప్పారు. ఏం ఘనత సాధించారని దశాబ్ది ఉత్సవాలు చేస్తున్నారని నిలదీశారు. కేంద్రంలోని మోడీ తొమ్మిదేళ్ల పాలనలో ప్రజలకు ఎంతో మేలు చేశామని పలు పథకాల గురించి వివరించారు. అధికార ప్రతినిధి కిశోర్ మాట్లాడుతూ.. ఐటీ రంగంలో 9.5 లక్షల ఉద్యోగాలు, పరోక్షంగా 27 లక్షల ఉద్యోగాలు సృష్టించామని కెటిఆర్ చెబుతున్న లెక్కలన్నీ పచ్చి అబద్ధమన్నారు. ఐటిరంగంపై సమాచారం ఇవ్వాలని ఆర్‌టిఐ ద్వారా అడిగితే లెక్కలు లేవని చెప్పిన సర్కారుకు ఇప్పుడు ఎక్కడ నుంచి వచ్చాయని ప్రశ్నించారు.

హైదరాబాద్ శివారు భూములపై సమగ్ర విచారణ

- కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని లెక్కలు తీస్తాం : రేవంత్ రెడ్డి

ప్రజాశక్తి – హైదరాబాద్ బ్యూరో

కాంగ్రెస్ ప్రభుత్వం వేల మంది రైతులకు భూములు పంచిపెట్టిందని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం గాంధీ భవన్‌లో రేవంత్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. మండల వ్యవస్థ వచ్చాక భూరికార్డులన్నీ మండలాలకు బదిలీ అయ్యాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం భూముల వివరాలను పారదర్శకంగా రికార్డు చేసిందని చెప్పారు. డిజిటలైజ్ చేసేందుకు భూభారతి పేరుతో పైలట్ ప్రాజెక్టును తీసుకొచ్చామన్నారు."రంగారెడ్డి జిల్లాలోనే 15 వేల ఎకరాలు భూదాన్ భూములు ఉన్నాయి. భూదాన్ భూములన్నీ అసైన్డ్ భూములే. భూదాన్ భూములను కాపాడాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కలెక్టర్‌కు లేఖ సైతం రాశారు. కందుకూరు మండలం తిమ్మాపూర్‌లోని భూములను నిషేధిత జాబితాలో చేర్చాం. ఆ జాబితాలో ఉన్న భూములకు రిజిస్ట్రేషన్లు జరగకూడదు. ధరణి నిషేధిత జాబితాలో ఈ భూములు లేవు. అన్నీ తొలగించారు. యాజమాన్యపు హక్కులు లేని వారికి లక్షల ఎకరాలను కాంగ్రెస్ పంచింది. పట్వారీ వ్యవస్థ ఉన్నప్పుడు భూ వివరాలు గ్రామంలోనే ఉండేవి. కాంగ్రెస్ పాలనలో పారదర్శకంగా భూ రికార్డులు ఉండేవి. 2004లో కాగితపు రికార్డులు భూ భారతి పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం డిజిటలైజ్ చేసింది. నల్గొండ, రంగారెడ్డి జిల్లాల్లో 23వేల ఎకరాల భూదాన్ భూములున్నాయి. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి గ్రామమైన తిమ్మాపూర్‌లో భూదాన్ భూములు అన్యాక్రాంతం అవుతుంటే కిషన్ రెడ్డి ఎందుకు మాట్లాడడం లేదు? తన గ్రామ భూములపై అప్పట్లో లేఖ రాసిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఇప్పుడు ఎందుకు సైలెంట్ అయ్యారు? రూ.వెయ్యి కోట్ల భూములు కెటిఆర్ అనుచరులు కొట్టేస్తున్నారు. రంగారెడ్డి జిల్లా భారాస నేతలతో కలిసి తిమ్మాపూర్ భూములను దోచుకుంటున్నారు. కలెక్టర్లని కెటిఆర్ కీలు బొమ్మలుగా మార్చారు. రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి కలెక్టరేట్ల ముందు వేలాది మంది రైతులు పడిగాపులు కాస్తున్నారు. ధరణి సమస్యలు క్లియర్ కావాలంటే 30 శాతం కమిషన్ ఇవ్వాల్సిందే. ధరణి రద్దు చేసి ప్రజలకు ఇబ్బందులు లేని పాలసీ తెస్తామంటే కెసిఆర్‌కి ఏడుపు ఎందుకు? రాహుల్ గాంధీ చేసిన భారత్ జోడో యాత్రలోనూ ధరణి బాధితులు తమ ఆవేదన తెలియజేశారు. కాంగ్రెస్ వస్తే ధరణి రద్దు చేస్తుందని, ధరణి రద్దు చేస్తే రైతు బంధు, రైతు బీమా రాదని కెసిఆర్ తెలంగాణ ప్రజలను కన్ఫ్యూజ్ చేస్తున్నారు. ధరణిని రద్దుచేసి ప్రజలకు ఉపయోగపడే నూతన విధానం తెస్తాం. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రంగారెడ్డి, సంగారెడ్డి, మేడ్చల్ భూములపై విచారణ జరిపిస్తాం" అని రేవంత్ తెలిపారు.

సింగరేణిని కాపాడింది చంద్రబాబే

- ఆ ఎన్నికల్లో గెలుపునకు సమిష్టి కృషి
- టిడిపి క్రమశిక్షణ కమిటీ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి – హైదరాబాద్ బ్యూరో

సింగరేణి ఎన్నికల్లో టిఎన్‌టియుసి అనుబంధ సంఘమైన ఎస్‌సిఎల్‌యు గెలుపు కోసం కృషి చేయాలని ఆ సంఘం నాయకులకు తెలుగుదేశం పార్టీ జాతీయ క్రమశిక్షణ కమిటీ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు సూచించారు. సోమవారం రాష్ట్ర పార్టీ కార్యాలయం ఎన్‌టిఆర్ ట్రస్టు భవన్‌లో టిఎన్‌టియుసి ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ అప్పుల్లో కూరుకుపోయిన సింగరేణి, టిడిపి హయాంలో లాభాల బాట పట్టిందన్నారు. సింగరేణి బొగ్గు గని కార్మికులను కాపాడుకోవడానికి నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విశేష కషి చేశారని గుర్తు చేశారు. కేంద్రం ప్రభుత్వం సింగరేణిని ప్రయివేటు పరం చేసేందుకు సిద్ధమైనపుడు 42 వేల మంది కార్మికుల భద్రతకు బరోసా ఇస్తూ.. కేంద్రం నుంచి రూ. 663 కోట్ల వడ్డీ లేని రుణాలు మాఫీ చేయించిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. నేడు సింగరేణిపై అధికారం చెలాయిస్తున్న అధికార టీఆర్ఎస్ అనుబంధ కార్మిక సంఘమైన టిజిబిజికెఎస్ కుటుంబ పాలనకు చరమగీతం పలికేందుకు టిఎన్‌టియుసి శ్రేణులు సమష్టిగా పోరాడాలన్నారు. ఎన్నో ఏళ్లుగా కాపాడుకుంటూ వస్తున్న సింగరేణి బొగ్గు గని కార్మికులను బిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందన్నారు. తెలంగాణలో తెలుగుదేశం గెలుపునకు రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ త్వరలో నిర్వహించే బస్సు యాత్ర విజయవంతానికి టిఎన్‌టియుసి కీలక పాత్ర పోషించాలని సూచించారు. ఈ సమావేశంలో టిఎన్‌టియుసి రాష్ట్ర అధ్యక్షుడు ఎస్కె బోస్, పెద్దపల్లి పార్లమెంటు టిడిపి అబ్జర్వర్ బి సంజయ్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి నిమ్మకాయల ఏడు కొండలు, రామగుండం అసెంబ్లీ నియోజకవర్గం కో–ఆర్డినేటర్ పెద్దపల్లి సత్యనారాయణ, టిటిడిపి మీడియా కో–ఆర్డినేటర్ బియ్యని సురేశ్, టిఎన్‌టియుసి రాష్ట్ర నాయకులు మోహన్ రావు, రత్నాకర్ రావు, ప్రసాద్ బాబు, మణి రామ్ సింగ్, గడల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

నల్లపోచమ్మ మహంకాళి దేవాలయం నూతన కమిటీ ఎన్నిక

హైదరాబాద్ : నల్లపోచమ్మ మహంకాళి దేవాలయం నూతన అధ్యక్షునిగా ప్యాటా నందకిశోర్, ప్రధాన కార్యదర్శిగా కుడుముల రాకేష్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయినట్లు వారు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో సలహాదారులు, కమిటీ సభ్యులు, పధాధికారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షునికి సన్మానించడం జరిగింది. ఈ సంవత్సరం 101 వార్షిక భోనాలు ఎంతో ఘనంగా నిర్వహిస్తామని వారు ప్రకటించారు.

ఆరో బ్రాండ్ నుంచి ఎస్ఎస్23 కలెక్షన్లు

హైదరాబాద్ : ఐకానిక్ ప్రీమియం మెన్స్ వేర్ బ్రాండ్ అయిన ఆరో తాజాగా తన నూతన కలెక్షన్‌ను విడుదల చేసినట్లు తెలిపింది. ఈ సమ్మర్ స్ప్రింగ్ కలెక్షన్‌లో అన్ని సందర్భాలకు సరిపోయేలా పురుషుల దుస్తులు ఉంటాయని పేర్కొంది. ఆటోప్రెస్ షర్టులు, ఆటోఫ్లెక్స్ ప్యాంట్లు, ఐకానిక్ వైట్ షర్టులతో సహా ఫార్మల్ వేర్లు ఈ కొత్త కలెక్షన్‌లో ఉన్నాయని తెలిపింది. ఆరో కొత్త ఎస్ఎస్ 23 కలెక్షన్లు లేటెస్ట్ ట్రెండ్లకు అనుగుణంగా ఉంటాయని ఆరో సిఇఒ సుమన్ సాహా పేర్కొన్నారు.

కామినేనిలో అడ్వాన్స్ న్యూరో సెంటర్ ప్రారంభం

హైదరాబాద్ : నగరంలోని ఎల్‌బి నగర్‌లోని కామినేని హాస్పిటల్‌లో కొత్తగా ఏర్పాటు చేసిన అడ్వాన్స్ న్యూరో సెంటర్‌ను సీనియర్ న్యూరో సర్జన్, డాక్టర్ నవీన్ కుమార్ లాంచనంగా ప్రారంభించారు. "మనవ శరీరంలో మెదడు, వెన్నుపూస, నాడీ వ్యవస్థ అత్యంత ముఖ్యమైనవి. ప్రస్తుత సమాజానికి మెదడు, నరాలు, కండరాలకు సంబంధించిన జబ్బులు ప్రతి మనిషిని ఏదో ఒక సమయంలో ఇబ్బంది పెడుతున్నాయి. ఇటువంటి సమస్యలన్నింటికీ ఒకే గొడుగు కింద చికిత్సనందించేందుకు వీలుగా అడ్వాన్స్ న్యూరో సెంటర్‌ను ఏర్పాటు చేశాం." అని డాక్టర్ నవీన్ కుమార్ తెలిపారు.

రామనర్సయ్యకు అండగా ఉంటాం...

- మంత్రి హరీశ్ రావు పరామర్శ

ప్రజాశక్తి – హైదరాబాద్ బ్యూరో

నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న జానపద గాయకుడు గిద్దె రామ నరసయ్యను సోమవారం మంత్రి హరీష్ రావు పరామర్శించారు. ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసానిచ్చారు. ఉద్యమ సమయంలో రామనర్సయ్య పాట ద్వారా చేసిన సేవలు మరిచిపోలేమని తెలిపారు. ధైర్యంగా ఉండాలని సూచించారు. ఆయన త్వరగా పూర్తిగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డికి తప్పిన ప్రమాదం

- బైక్‌ను తప్పించబోయి చెట్టుకు ఢీకొట్టిన కారు

ప్రజాశక్తి – హైదరాబాద్ బ్యూరో

ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డికి తృటిలో ప్రమాదం తప్పింది. కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలో ఆయన కారు ప్రమాదానికి గురైంది. సోమవారం హుజురాబాద్‌లో 2కే రన్‌కు హాజరయ్యేందుకు కరీంనగర్ నుంచి బయలుదేరారు. శంకరపట్నం మండలం తాడికల్ గ్రామ సమీపంలో బైకును తప్పించబోయి కారు చెట్టును ఢీకొని పొలాల్లోకి దూసుకెళ్లింది. వెంటనే ఎయిర్ బెలూన్లు ఓపెన్ కావడంతో పెను ప్రమాదం తప్పింది. అనంతరం ఆయన మరో కారులో హుజురాబాద్ వెళ్లి ఆస్పత్రిలో ప్రాథమిక చికిత్స చేయించుకుని 2కే రన్‌లో పాల్గొన్నారు.

నీతి బోధనలు సుమతీ శతక పద్యాలు

ప్రజాశక్తి – కల్చరల్

కల కంఠి కన్నీరు వొలికిన సిరి ఇంట నుంట నొల్లదు, కనకపు సింహాసనమున శునకం కూర్చుండిన, అడిగిన జీతంబియ్యని, వంటి పద్యాలలో కుటుంబ, సామాజిక విలువలు చాటిన బద్దెన సుమతీ శతకం పద్యాలు నీతి బోధనలు అని సిబిఐ విశ్రాంత న్యాయస్థానం న్యాయ మూర్తి జస్టిస్ నగమారుతీ శర్మ అన్నారు. శ్రీ త్యాగరాయ గానసభలోని కళా సుబ్బారావు కళా వేదిక పై గాన సభ నిర్వహణలో జరుగుతున్న దశాబ్ది పూర్వ మహనీయులు యాదిలో భాగంగా బద్దెన సంస్మరణ సమావేశం జరిగింది. ముఖ్యఅతిధిగా జస్టిస్ నాగ మారుతీ శర్మ పాల్గోని మాట్లాడుతూ 13 వ శతాబ్ది వాడైన బద్దెన అసలు పేరు భద్ర భూపాలుడు అని కాకతీయ రుద్రమదేవి సామంత రాజుగా వుండేవారు అని చరిత్రలో నమోదు ఇనదన్నారు. నాటి సామాజిక, రాజకీయ, కుటుంబ వ్యవస్థల ప్రభావం బద్దెన సుమతీ శతక పద్యాలపై వుందని వివరించారు. ఆ పద్యాలు నేటికి సాధ్యశ్యమె నన్నారు. నేడు శతక పద్యాలు ప్రాథమిక విద్య సంస్థలలో బోధించట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గాన సభ అధ్యక్షుడు కళా జనార్ధన మూర్తి అధ్యక్షత వహించిన వేదికపై కళా పోషకుడు వెంకట రెడ్డి, గాయకుడు త్రినాథరావు, న్యాయవాది శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

నవల ఆవిష్కరిస్తున్న సుద్దాల అశోక్ తేజ తదితరులు

పన్నీరు కన్నీరు నవల జీవిత సత్యాలు

- గీత రచయిత సుద్దాల అశోక్ తేజ

ప్రజాశక్తి కల్చరల్

పన్నీరు కన్నీరు నవలలో వాస్తవ జీవిత సత్యాలు ఉన్నాయని ప్రముఖ గీత రచయిత సుద్దాల అశోక్ తేజ అన్నారు. రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో ఎంవిఆర్ ఫౌండేషన్ నిర్వహణలో నందివాడ భీమారావు రచించిన పన్నీరు కన్నీరు నవల ఆవిష్కరణ సభ జరిగింది. ముఖ్య అతిథిగా సుద్దాల అశోక్ తేజ గ్రంథాన్ని అవిష్కరించి మాట్లాడారు. కేంద్ర గణాంక శాఖలో ముఖ్య గణాంక అధికారిగా పని చేసిన భీమారావు వివిధ వ్యక్తుల మనస్తత్వాలు అవగాహన చేసుకుని నవలలో పాత్రలను చిత్రీకరణ చేశారన్నారు. ఎనభై ఏళ్ల వయస్సులోను భీమా రావు సాహితీ వ్యాసంగం కోన సాగిస్తున్నారని అభినందించారు. రచయిత్రి చిల్లర భవాని గ్రంథాన్ని సమీక్ష చేశారు పూర్వ ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ సుధీర్ కుమార్ అధ్యక్షత వహించిన సభలో ప్రముఖ కాలమిస్ట్ చీకోలు సుందరయ్య తదితరులు పాల్గొన్నారు.

నిమ్స్ కొత్త బ్లాక్ భూమిపూజ ఏర్పాట్లు పరిశీలన

ప్రజాశక్తి – హైదరాబాద్ బ్యూరో

బుధవారం వైద్యారోగ్య దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని నిమ్స్‌లో కొత్త బ్లాకు నిర్మాణానికి సిఎం కెసిఆర్ భూమి పూజ, శంకుస్థాపన చేయనున్నారు. సంబంధిత ఏర్పాట్లను వైద్యారోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు పరిశీలించారు. సోమవారం వైద్యారోగ్య, రోడ్లు, భవనాలశాఖ అధికారులతో కలిసి ఆయన అక్కడ పర్యటించారు. సిఎం భూమిపూజ అనంతరం నిర్వహించే సభ ఏర్పాట్ల గురించి అధికారులకు సూచనలు చేశారు. అవసరమైన సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. ఎవరికీ ఎలాంటి ఇబ్బందులూ కలగకుండా చూడాలని కోరారు. వచ్చిన వారికి భోజన సదుపాయాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఎలాంటి ట్రాఫిక్ సమస్య రాకుండా చూడాలని పోలీసు అధికారులను ఆదేశించారు. నిమ్స్ విస్తరణ పనుల్లో భాగంగా రూ.1,571 కోట్లతో రెండు వేల పడకలతో కొత్త బ్లాక్ ను నిర్మించనున్న సంగతి తెలిసిందే.

టివివిపి జెఎసి చైర్మన్ డాక్టర్ వినయ్ కుమార్

ప్రజాశక్తి –హైదరాబాద్ బ్యూరో

తెలంగాణ వైద్య విధాన పరిషత్ (టివివిపి) జాయింట్ యాక్షన్ కమిటీ (జెఎసి) చైర్మన్‌గా డాక్టర్ వినయ్ కుమార్ ఎన్నికయ్యారు. ఈ మేరకు సోమవారం జెఎసి నాయకులు డాక్టర్ ఎం.శ్రీనివాస్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్ ఉద్యోగులకు ట్రెజరీ నుంచి జీతాలు ఇస్తున్నట్టుగానే తెలంగాణలోనూ ట్రెజరీ జీతాలు సాధించడమే తమ లక్ష్యమని తెలిపారు.

టార్గెట్ ఈటల?

- పీక్‌స్టేజీకి బిజెపి నేతల లొల్లి
- ఈటల, బండి గ్రూపులుగా చీలిక
- మాజీ ఎంపి జితేందర్‌రెడ్డి ఇంట్లో పలువురు నేతల భేటీ
- కొండా, విజయశాంతి, వివేక్, విఠల్, బూర తదితరుల హాజరు
- ఈటలకు ప్రమోషన్ ప్రచారంపై పెదవివిరుపు

ప్రజాశక్తి –హైదరాబాదట బ్యూరో

బిజెపిలో పదవుల మార్పు అంశం చిచ్చు రేపుతోంది. కొంత కాలంగా నడుస్తున్న అంతర్గపోరు పీక్‌స్టేజీకి చేరుతోంది. మొన్నటిదాకా బండికి వ్యతిరేకంగా వీచిన గాలి ఇప్పుడు ఈదురుగాలై ఈటల వైపు మళ్లింది. ఈ రాజకీయ తుఫాన్ బిజెపిలో కల్లోలం సృష్టించేలా కనిపిస్తోంది. ఈ విషయంలో జాతీయ నాయకత్వం ఎత్తులు జిత్తులు కూడా పనిచేయట్లేదని తెలుస్తున్నది. ఆ పార్టీలో ఇన్నాళ్లు ఈటల రాజేందర్ పాట పాడినోళ్లంతా ఇప్పుడు బండి రాగం ఎత్తుకోవడం కొత్త పరిణామాలకు దారితీస్తోంది. ఇప్పుడు ఈటలే టార్గెట్‌గా తతంగం నడుస్తోంది. అందులో భాగంగానే తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పనిచేసి ఇప్పుడు బిజెపిలో ఉన్న నేతలంతా ఉన్న ఫలానా మాజీ ఎంపి జితేందర్‌రెడ్డి ఇంట్లో భేటీ కావడం కాక పుట్టిస్తున్నది. ఆ సమావేశంలో విజయశాంతి, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, విఠల్, బూర నర్సయ్యగౌడ్, రవీంద్రనాయక్, వివేక్, మహేశ్వర్‌రెడ్డి, తదితర నేతలంతా పాల్గొన్నారు. బిజెపిలో చీలిక తెచ్చేందుకు కెసిఆర్ కుట్ర చేస్తున్నాడంటూ సమావేశం అనంతం మీడియాకు చెప్పినప్పటికీ.. బిజెపిలో ఈటలకు ప్రమోషన్‌పైనే ప్రధానంగా చర్చ నడిచిందని తెలుస్తోంది. ఈ ప్రమోషన్‌పై ఆ నేతలంతా ఈటలకు వ్యతిరేకంగా మారి బండికి అనుకూలంగా మారారని ప్రచారం జరుగుతున్నది. తామూ ఉద్యమకారులమే...తమకూ ప్రజల్లో పేరుంది... మమ్ముల్ని అధిష్టానం ఎందుకు పట్టించుకోవట్లేదు? అనే కొత్తపల్లవి ఎత్తుకున్నట్టు తెలిసింది. పార్టీ కార్యాలయం కేంద్రం కాకుండా రోజుకో చోట నేతలు సమావేశాలు పెట్టుకోవడం, ఎవరికి తోచినది వారు మాట్లాడుతుండటం..బయట జరుగుతున్న ప్రచారానికి మరింత బలం చేకూరుస్తోంది.

కొద్దిరోజులుగా ఈటల రాజేందర్ బిజెపి అధిష్టానంపై గుర్రుగా ఉన్నారు. తనకు మొదటి నుంచి అనుకూలంగా ఉంటూ వచ్చిన కొండా కూడా అధ్యక్ష మార్పుపై బహిరంగంగానే మాట్లాడారు. పొంగులేటి చేరికపై ఈటలనైతే ఒకడుగు ముందుకేసి ఖమ్మం జిల్లాలో బిజెపి లేనేలేదని చెప్పారు. దీంతో ఆయన అసంతృప్తిని చల్లబర్చేందుకు అధిష్టానం అస్సాం సిఎం హిమంత బిశ్వశర్మతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయించింది. ఈ నేపథ్యంలోనే తెలంగాణలో ఎన్నికల ప్రచార సారథి బాధ్యతలు ఈటల రాజేందర్‌కు, అధ్యక్ష బాధ్యతలు డికె అరుణకు, బండి సంజయ్‌కి కేంద్ర మంత్రి పదవిని అధిష్టానం ఇవ్వనున్నట్టు జోరుగా ప్రచారం జరుగుతోంది. ఇదే విషయంపై బండి మాట్లాడుతూ..రాష్ట్రంలో అధ్యక్షుడి మార్పే ఉండదు..ఎన్నికలు తన సారథ్యంలోనే జరుగు తాయని కుండబద్దలు కొట్టినట్టు చెప్పారు. ఇదే అంశంపై గతంలో..'బిజెపిలో కార్యకర్త స్థాయి నుంచి ఎదిగినవాడ్ని నన్ను అణచాలని చూస్తే ఊరుకునే వ్యక్తి'ని కాదంటూ బండి వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. అప్పటి నుంచీ ఈటలను డౌన్‌ఫాల్ చేయడాన్ని బండి గ్రూపు తీవ్రం చేసింది. బండి సారథ్యంలో ఉప ఎన్నికల్లో రెండు ఎమ్మెల్యే స్థానాలు గెలిచాం..జీహెచ్ఎంసీలో 48 స్థానాలు గెలిచాం...చేరికల కమిటీ చైర్మెన్‌గా ఈటల ఏం చేసారనే ప్రచారాన్ని ఉధృతం చేసింది. అదే సమయంలో ఈటల అసలు పార్టీనే లేదని చెప్పిన ఖమ్మంలో అమిత్‌షా సభను జయప్రదం చేసి ఈటలకు, అధిష్టానానికి తన సత్తా ఏంటో చూపాలని బండి స్వయంగా సభ ఏర్పాట్లు, జనసమీకరణ అంశాలను దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. ఇదిలా నడుస్తుండగానే బిసి సామాజిక తరగతిలో బలమైన నేతగా ఉన్న ఈటల రాజేందర్‌ను రాజకీయంగా వాడుకుని వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో సీట్లు పెంచుకోవాలనే భావనలో బిజెపి అధిష్టానం ఓ అంచనాకు వచ్చి త్వరలో ఎన్నికల ప్రచార సారథ్య బాధ్యతలు అప్పగించనున్నదనే ప్రచారం ఊపందుకుంది. దీంతో టికెట్లు ఆశిస్తున్న, కీలక నేతలు ఈటలను కలిసేందుకు ఆదివారం నాడు ఆయన నివాసానికి వెళ్లడంతో అక్కడ సందడి నెలకొంది. మరోవైపు ఈటల వెనుక ఉన్నవారంతా ఒక్కసారిగా వేరుకుంపటి పెట్టేశారు. 'నేను అణగదొక్కితే అణిగి ఉండేవాన్ని కాదు..నేనేంటో చూపిస్తా' అని బండి వ్యాఖ్యలు చేసినట్టుగానే జరుగుతున్నది. ఓ పక్క బండి సంజయ్...కేంద్ర మాజీ మాజీ మంత్రి ప్రకాశ్ జవదేవకర్‌తో వేములవాడ పర్యటనలో ఉండి తెరవెనుక నుంచి రాజకీయం నడిపిస్తున్నట్టు, ఇన్నాళ్లు ఈటలకు అనుకూలంగా ఉన్న కొందరిని వ్యతిరేకంగా మార్చి ఎగదోసినట్టు ప్రచారం జరుగుతోంది. సీనియర్ నేతల భేటీలో పార్టీలో ఈటలకు ప్రమోషన్‌పైనే ప్రధానంగా చర్చ జరిగిందని తెలిసింది. ఈటల రాజేందర్ తమని అడ్డుపెట్టుకుని రాజకీయంగా ఢిల్లీ నుంచి చక్రం తిప్పాలని చూస్తున్నారని ఆ నేతలు ప్రధానంగా ఆరోపణలు చేసినట్టు ప్రచారం జరుగుతోంది. రాష్ట్ర అధ్యక్షులు ఇక్కడ ఉండగా..ఢిల్లీకి వెళ్లి మరీ పదవుల మార్పుపై లీకులు ఇవ్వడాన్ని ఖండించినట్టు తెలిసింది. ఎంకి పెళ్లి సుబ్బి చావుకొచ్చినట్టు ప్రచార సారథ్య బాధ్యతల పదవి అప్పగింత చర్చ ఈటల మెడకు చుట్టుకుంటున్నది. బిజెపిలో ఏకాకిని చేస్తున్నది. మరోవైపు మొన్నటిదాకా బండికి వ్యతిరేకంగా ఉండి సడన్‌గా ప్లేటు ఫిరాయించిన ఈ నేతలు రానున్నకాలంలో ఆ పార్టీలో ఎంత మంది ఉంటారనేదీ ప్రశ్నార్థకమే. పార్టీలో ఒకదాని వెనుక ఒకటిగా జరుగుతున్న పరిణామాలు బిజెపి జాతీయ నాయకత్వానికి పెద్ద తలనొప్పిగా మారాయి.